క్లుప్తంగా

నాయీ బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడిగా సాయికుమార్



కామారెడ్డి టౌన్: పట్టణ నాయీ బ్రాహ్మణ సంఘం ఎన్నికలను మంగళవారం జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి మున్నూరుకాపు సంఘ భవనంలో నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా మంగళారపు సాయికుమార్‌కు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ నూతన కమిటీని త్వరలో ప్రకటిస్తామని నూతన అధ్యక్షుడు ప్రకటించారు. మంగళి కుల వృత్తులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. నేతలు నర్సింలు, మల్లేష్, గోపాల్, శ్రీనివాస్, స్వామిరాజ్, రాజయ్య, నాందేవ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు ముందుకు రావాలి



పనులు ప్రారంభిస్తున్న ఎంపీడీవో

బిచ్కుంద(జుక్కల్): ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికి లబ్ధిదారులు ముందుకు రావాలని ఎంపీడీవో గోపాల అన్నారు. మంగళవారం గుండెకల్లూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి పనులను ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొంత స్థలం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇస్తుంది.. ఇళ్లు లేని నిరుపేదలు కట్టుకొని సొంతింటి కల నెరవేర్చుకోవాలని సూచించారు. ఎంపీవో నాగరాజ్, కార్యదర్శి ఉన్నారు.

ర్యాగట్లపల్లిలో..



ర్యాగట్లపల్లిలో ముగ్గు పోస్తున్న అధికారులు

భిక్కనూరు: మండలంలోని ర్యాగట్లపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చి మంగళవారం ముగ్గు పోశారు. గ్రామంలో ఐదు ఇళ్లకు ముగ్గు పోసినట్లు ఎంపీడీవో రాజ్‌కిరణ్ రెడ్డి చెప్పారు. పంచాయతీ కార్యదర్శి సౌజన్య, నేతలు రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, తదితరులున్నారు.

విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రను వ్యతిరేకించాలి



మాట్లాడుతున్న రఘురాం

కామారెడ్డి టౌన్: ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రను వ్యతిరేకించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కమిటీ సభ్యుడు రఘురాం విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థని, కేంద్రం తన సొంత ఎజెండాను వర్సిటీలలో అమలు పరిచేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. వీసీల నియామకాలను రాష్ట్ర గవర్నర్‌లకు అప్పగించడం సరికాదన్నారు. జిల్లా కన్వీనర్ శివ ప్రసాద్, నాయకులు నవీన్, కృష్ణ, గణేష్, పవన్, అజయ్ తదితరులున్నారు.

అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మృతి



తాడ్వాయి(ఎల్లారెడ్డి): కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మక్కాయ్ బాలయ్య (54)మంగళవారం అనారోగ్యంతో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బాలయ్య గత కొన్ని రోజుల నుంచి క్యాన్సర్‌తో పోరాడుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. బాలయ్య 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేశారని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

నస్రుల్లాబాద్(బాన్సువాద): నస్రుల్లాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి, హెడ్ కానిస్టేబుల్ గూండ్ల సాయిలు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఎంఈవో చందర్, మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు గునిగెరి హన్మాండ్లు, ఉపాధ్యాయులు ఇందిర, బాల్‌రాజు, కిషన్ లాల్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి: పట్టణంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులకు పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు మాధురి మంగళవారం పరీక్షా ప్యాడ్‌లను పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన ఫేర్‌వెల్ కార్యక్రమంలో భాగంగా ఎంఈవో వెంకటేశం చేతుల మీదుగా విద్యార్థినులకు పరీక్షా ప్యాడ్‌లను అందించారు.

ఎమ్మెల్సీ గెలుపు.. బీజేపీ సంబురాలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య విజయం సాధించడంతో మంగళవారం జిల్లాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ..తెలంగాణాలో రోజురోజుకు బీజేపీ ఓటు బ్యాంకు పెరుగుతోందని ఈ ఎన్నిక స్పష్టం చేసిందన్నారు. ప్రజలంతా బీజేపీ వైపే ఉన్నారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్‌ను బొంద పెట్టి బీజేపీ అధికారం ఇవ్వబోతున్నారని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ గెలుపునకు కష్టపడ్డ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి ధన్యవాదాలు, తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్



కోనా బాన్సువాడ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు స్వీట్లు పంచుతున్న బీజేపీ నాయకులు



రాజంపేటలో బాణసంచా కాల్చుతూ..



లింగంపేటలో..



ఎల్లారెడ్డిలో..



మద్నూర్‌లో.. తపస్ ప్రతినిధులు



దోమకొండలో..



నస్రుల్లాబాద్‌లో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు



మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో..

పార్టీలు వేరైనా రైతులు ఒక్కటే

కామారెడ్డి అర్బన్: పార్టీలు వేరైనా రైతులందరు ఒకటే అన్న నినాదంతో 46 ఏళ్లుగా జాతీయ స్థాయిలో రైతు ఉద్యమాలు చేస్తున్న సంఘం భారతీయ కిసాన్ సంఘ్ అని జిల్లా అధ్యక్షుడు పైడి విఠల్‌రెడ్డి అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక గాంధీగంజ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బలరాముడి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. నేతలు కొమిరెడ్డి పెద్ద అంజన్న, ఆర్ల శంకర్‌రావు, తదితరులున్నారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పలు గ్రామాల్లో భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించారు. అలాగే మండలంలోని పలువురు ఆదర్శ రైతులను సన్మానించారు. అనంతరం రైతు నాయకులు మాట్లాడారు. రాబోయే రోజుల్లో రైతు రాజ్యం రావడం ఖాయమన్నారు. రైతులు పండించే పంటలకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండు చేశారు. రైతు దేశానికి వెన్నుముక లాంటివాడన్నారు. రైతుల శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకోవాలన్నారు.



బలరాముడికి పూజలు నిర్వహిస్తున్న సంఘం నేతలు

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు ఎర్రాపహాడ్, చందాపూర్, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాలలో మంగళవారం భారతీయ కిసాన్‌సంఘ్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెండాలను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు విఠల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

‘ఇంటర్’కు ఏర్పాట్లు పూర్తి

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీయట్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా 38 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు జరుగనున్నాయి. పరీక్షా కేంద్రాలను స్థానిక అధికారులు పరిశీలించారు. నేడు ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానుండగా, రేపటి నుంచి సెకండియర్ విద్యార్థులకు ప్రారంభమవుతాయి. ఐదు నిమిషాలు ఆలస్యమైనా ఎగ్జామ్‌కు అనుమతి ఉంది. ఈ సారి పరీక్షలు సీసీ కెమెరాల నిఘాలో జరుగనున్నాయి. పోలీసులు పరీక్షా కేంద్రాల ఆవరణలో 144 సెక్షన్ విధించనున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



గోపాల్‌పేటలోని పరీక్షాకేంద్రంలో హాల్‌టికెట్ నంబర్లను బెంచీలపై వేస్తున్న సిబ్బంది



బీబీపేటలో పరీక్షలకు సిద్ధం చేస్తున్న సిబ్బంది



ఎల్లారెడ్డి మోడల్ కళాశాలలో..

ఘనంగా లైన్‌మెన్ దినోత్సవం



బీబీపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యుత్ సిబ్బంది



పెద్దకొడప్‌గల్ విద్యుత్ కార్యాలయంలో..

జిల్లా పరిధిలో మంగళవారం లైన్‌మెన్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉన్నతాధికారులు పాల్గొని సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారిని సన్మానించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని విద్యుత్ ఉన్నతాధికారులు కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



కామారెడ్డిలో..



భిక్కనూరులో పొలం బాట కార్యక్రమంలో..



లైన్‌మెన్‌లతో మాట్లాడుతున్న డీఈ విజయ సారథి

విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

ఎల్లారెడ్డిరూరల్ : వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డీఈ విజయసారథి అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి సబ్‌స్టేషన్‌లో లైన్‌మెన్లతో సమావేశం నిర్వహించారు. వినియోగదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం లైన్‌మెన్ల దినోత్సవం సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించారు. ఏఈ వెంకటస్వామి తదితరులున్నారు.

స్తంభం అమర్చారు.. తీగలు మరిచారు



ఖాళీగా ఉన్న విద్యుత్ స్తంభం

ర్యాగట్లపల్లిలో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి దానికి తీగలు బిగించడం ట్రాన్స్‌కో అధికారులు మరిచారు. ఈ విషయమై గ్రామస్తులు పలు మార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా వారు పట్టించుకోలేదు. కనెక్షన్ ఇవ్వకపోవడంతో వేరే విద్యుత్ స్తంభాలపై అధిక లోడ్ పడి ప్రజలు కరెంట్ కష్టాలు అనుభవిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి తీగలు బిగించాలని ర్యాగట్లపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

– భిక్కనూరు



జనగామలో పనులను పరిశీలిస్తున్న సతీష్ యాదవ్

బీబీపేట: జనగామలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం మండల ప్రత్యేకాధికారి సతీష్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, కార్యదర్శి కాశికల్యాణ్, తదితరులున్నారు.

సంగోజీవాడిలో..

సాగునీటి సమస్య పరిష్కారం



బోరు మోటారును పరిశీలిస్తున్న ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని రెడ్డి కాలనీవాసులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న సమస్యపై ‘తాగునీటి గోస తీర్చండి సారూ’ అనే శీర్షికతో సాక్షి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి స్పందించారు. కాలనీలో ఉన్న సింగిల్ ఫేజ్ మోటార్ పరిశీలించారు. ఆ బోరు మోటార్‌లో నీరు తగ్గిపోవడం గమనించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. అలాగే మిషన్ భగీరథ పైపులైన్‌కు అందరూ మోటార్లు పెట్టడంపై కూడా స్పందించి గతంలో మాదిరి మిషన్ భగీరథ నీరు వచ్చే సమయంలో కరెంట్ తీయించేలా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు.

మొక్కల సంరక్షణకు చర్యలు



మల్లూర్‌తండాలోని వన నర్సరీని పరిశీలిస్తున్న అధికారులు

సాక్షి స్పందన

నిజాంసాగర్(జుక్కల్): మల్లూర్ తండా జీపీలోని వన నర్సరీని మంగళవారం మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, ఎంపీడీవో గంగాధర్ సందర్శించారు. అధికారుల నిర్లక్ష్యం.. మొక్కలకు శాపం పేరిట మంగళవారం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. వన నర్సరీని తనిఖీ చేసి ఎండిన మొక్కల వివరాలు సేకరించారు. బోరు మోటార్‌ను బాగు చేయించి ఎండిన మొక్కలకు నీళ్ల అందించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. మొక్కల పెంపకం, వన మహోత్సవంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఈజీఎస్, పంచాయతీ అధికారులను వారు హెచ్చరించారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

లింగంపేట(ఎల్లారెడ్డి): సురాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణపై విద్యార్థులకు మంగళవారం అటవీ శాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెక్షన్ అధికారి భాస్కర్ మాట్లాడారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల వృక్ష సంపదను కోల్పోయి మానవుని మనుగడకు ముప్పు ఏర్పడుతుందన్నారు. అడవులను కాపాడడం మనందరి బాధ్యతగా భావించాలన్నారు. చెట్లు ఉంటేనే సకాలంలో వర్షాలు పడి పంటలు సంవృద్ధిగా పండుతాయన్నారు. బీట్ అధికారి నిఖిల్, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్, శ్రీనివాస్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అటవీశాఖ సిబ్బంది

జిరాక్స్, ఆన్‌లైన్ సెంటర్లను మూసి ఉంచాలి

మద్నూర్(జుక్కల్): ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం దృష్ట్యా బుధవారం నుంచి పరీక్ష సమయాల్లో జిరాక్స్, ఆన్‌లైన్ సెంటర్లను మూసి ఉంచాలని ఎస్సై విజయ్‌కొండ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జిరాక్స్ సెంటర్లు, ఆన్‌లైన్ సెంటర్‌లను మూసి ఉంచాలని నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం ఇస్తున్న బీసీ కాలనీవాసులు

ఎల్లారెడ్డిరూరల్ : బీసీ కాలనీలో పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీ వాసులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. కాలనీలోని మురికి కాలువలలో చెత్త చెదారం పేరుకు పోయాయని, వాటిని శుభ్రం చేయించాలని కోరారు. అదే విధంగా వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు విన్నవించారు. కాలనీ వాసులు లింబేష్, మహేష్ తదితరులున్నారు.

ఇస్కాన్ యూత్ ఫెస్టివల్‌లో జిల్లా యువకులు



ఫెస్టివల్‌లో పాల్గొన్న జిల్లా యువకులు

కామారెడ్డి అర్బన్: ఆంధ్రప్రదేశ్‌లోని అహోబిలంలో నిర్వహించిన ఇస్కాన్ పరివర్తన్ సౌత్ ఇండియా మెగా యూత్ ఫెస్టివల్‌లో కామారెడ్డి జిల్లా యువకులు పాల్గొన్నారని స్థానిక ఇస్కాన్ సెంటర్ ఇన్‌చార్జి వెంకటదాసు ప్రభు తెలిపారు. యూత్ ఫెస్టివల్ అనేక ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల విషయాలు నేర్చుకున్నారని చెప్పారు. స్థానిక ఇస్కాన్ సెంటర్‌లో ప్రతి ఆదివారం నిర్వహించే వ్యక్తిత్వ వికాస తరగతులకు యువకులు హాజరు కావచ్చన్నారు. 99596 02551 నంబర్‌కు సంప్రదించవచ్చని ప్రభు అన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

తాడ్వాయి(ఎల్లారెడ్డి): సంగోజీవాడి గ్రామాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి రాజారాం సందర్శించారు. గ్రామంలోని అంగన్వాడికేంద్రం, పల్లెప్రకృతివనం, నర్సరీని పరిశీలించారు. అనంతరం గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. గ్రామ కార్యదర్శులకు పలు సూచనలు,సలహాలిచ్చారు. ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌అలీ, ఎంపీవో సవితారెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రతి కూలీకి పని కల్పించాలి

బిచ్కుంద(జుక్కల్): ఉపాధి హామీ పథకంలో ప్రతి కూలీకి పనులు కల్పించాల్సిన బాధ్యత జీపీ కార్యదర్శులపై ఉందని ఎంపీడీవో గోపాల్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జీపీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. కూలీలు పనులు చేసేచోట అధికారులు అన్ని వసతులు కల్పించాలని సూచించారు.



కూలీలతో మాట్లాడుతున్న అధికారి రాజారాం

సంక్షిప్తం

పల్లె దవాఖానా పరిశీలన



అన్నాసాగర్ పల్లె దవాఖానాను పరిశీలిస్తున్న డీపీవో పద్మజ

ఎల్లారెడ్డిరూరల్: అన్నాసాగర్‌లో గల పల్లె దవాఖానాను డీపీవో పద్మజ మంగళవారం పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వైద్యులు అజ్మతుల్లా, హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ తదితరులున్నారు.



కస్తూర్బాగాంధీ పాఠశాలలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి

కస్తూర్బా గాంధీ పాఠశాల తనిఖీ

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి శ్రీపతి తనిఖీ చేశారు. ఇంటర్, పదోతరగతి పరీక్షలకు బాలికలను సన్నద్ధం చేయాలని టీచర్లకు సూచించారు. అనంతరం సుల్తాన్ నగర్ గ్రామంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పరిశీలించారు. ఎంపీడీవో గంగాధర్ తదితరులు ఉన్నారు.

మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల..

ఎల్లారెడ్డి: పట్టణంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలను మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పీహెచ్‌సీ భవన నిర్మాణం..



నిర్మాణ పనులు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య

నస్రుల్లాబాద్(బాన్సువాద): మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను మంగళవారం డిప్యూటి డీఎంహెచ్‌వో విద్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. త్వరిత గతిన పనులు పూర్తి చేసి భవనం అప్పగించాలన్నారు. ఈఈవో రాహుల్, ఈఈ ఆంజనేయులు, పీఆర్ ఏఈ గోపీనాథ్, సీహెచ్‌వో దయానంద్, సూపర్‌వైజర్ గౌస్ తదితరులున్నారు.

ఉచిత వైద్య శిబిరం

రాజంపేట: మండల కేంద్రంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచితవైద్యశిబిరం నిర్వహించారు. పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్యులు అదితి అనిల్, శ్రీలేఖ, క్యాంప్ ఆర్గనైజర్ వెంకట్, సిబ్బంది దేవదాసు, సునీత, ఆకృషలు పాల్గొన్నారు.